పేరును మాత్రం వదులుకోను!''

మౌనంగా వింది సుమ.

''మీరేమైనా నాతో మాట్లాడద ... మకున్నారా?'' అడిగాడతను సుమ దగ్గరగా వ...

మళ్లీ తనే 'కేవలం పేరు కోసం మని... వదులుకునేంత కుసంస్కారి కాదు ఈ సుమ, ...గా!'' అన్నాడు.

తననలా పొగుడుతూంటే మనసంత ...కుచించుకుని పోయినట్లనిపించింది ...సుకు.

'అవునూ... కాదూ!' అన్నట్టు తలాడిం...ది.

''థాంక్స్. అయితే నేను నీకు నచ్చినట్టే!''

సిగ్గుతో తలాడించింది సుమ.

నవ్వుతూ బైటికొచ్చిన సుమని ఆ...ర్యంగా చూసింది జానకి. రహస్యంగా ఆమె ...రకళ్లి చిన్నగా అడిగింది జానకి కూతుర్ని ''అ... తన పేరు మార్చుకోవడానికి ఒప్పుకున్నాడా ఏం?'' అనడిగింది.

''లేదమ్మా... నేనే నా మనసు మార్చుకున్నాను. అతనిలోని సెంటిమెంట్స్ నాకు నచ్చాయి. అతని ఫీలింగ్స్ నాకు నచ్చాయి. ఇక అతని పేరుతో నాకు పనేముంది?''

ఒక్క పదినిముషాల్లోనే సుమ మనసుని మార్చేసిన రామలింగం వైపు ఆశ్చర్యంగా చూసింది జానకి.

''మీ పేరు విషయంలోనే కాస్తంత అసంతృప్తిగా ఉంది బాబు మా అమ్మాయికి!''

''డోంట్ వర్రీ ఆంటీ. ఐ కెన్ మేనేజ్ హర్!''

''చాలా కష్టం బాబు''

''కష్టాన్ని ఇష్టంగా మార్చుకోవడం లోనే వుంది మన గొప్పతనమంతా''

పెళ్ళిచూపులకు ముందు ఒకరోజు సరదాగా తమింటికొచ్చి తనతో రామలింగం సంభాషించిన విషయం సుమకు చెప్పకపోవడం మంచిదైంది అనుకుంది జానకి.

వేరే అమ్మాయికి కేవలం తన పేరు నచ్చలేదన్న విషయం అబద్ధం చెప్పి సుమ మనసుని తనకనుకూలంగా తిప్పుకున్న 'రామలింగం'కు తన తాతయ్య అప్పుడప్పుడనే మాటలు గుర్తుకొచ్చాయి. 'అవసరానికి అబద్ధాలాడితే తప్పు లేదు- నిజం చెప్పడం కన్నా అబద్ధం చెప్పడమే మేలనుకుంటే ఆ పని చెయ్యడం తప్పుకాదు' అని తమాషాగా అనే తాతయ్యని గుర్తుకి తెచ్చుకున్నాడు రామలింగం.

-కె. లలితారాజ్
(ఒంగోలు)

# తికరసం


'తికరసం' అనే టైటిల్ చూసి 'తిక్కర...' అని చదువుకున్నారా! అచ్చు తప్పు పడిందని అను...న్నారా! కాదు, కానేకాదు. కచ్చితంగా 'తికరసమే'! అదే... నవరసాల్లో 'తికరసం' లేదే అని ఆశ్చర్యపోతున్నారా ...వును మరి, నేనూ కొత్తలో అలానే అనుకున్నాను, న... ఫ్రెండ్ రామారావు చెప్పేవరకూ.

రామారావు 'తికరసం'లో క్రియాశీలక ...్యుడు. 'తికరసం' అనగా 'తిరిగొచ్చిన కథా రచయితల ...ఘం' అని అతనే నాకు చెప్పాడు. అది విని మొదట్లో ... ఆశ్చర్యపోయాను, ఇలాంటి సంఘం కూడా వుంద... అని. అన్నిటికీ యూనియన్లు ఉన్నట్లే తిరిగొచ్చిన ... రచయితలు అందరూ కలిసి పెట్టుకున్న సం... అని, దానికి అధ్యక్షుడు అయిన కథ్రలావుని ... పరిచయం చేశాడు రామారావు. కథ్రలావు అ... పేరు సుంద్రరావుగానీ, కథా రచయితగా ... తెచ్చుకోవాలని కథ్రలావు అని కలంపేరు పెట్టు... కథలు రాయడం మొదలుపెట్టాడుట. అం... అతనంటే గిట్టని వాళ్లు మాత్రం అతనికి క... రాయడం ఎలానూ రావు కాబట్టి (కథ్రలావు ... పేరు సరిగ్గా సరిపోయిందంటారు.

ఇంతకీ అసలు విశేషమేమిటంటే, వచ్చే ...వారం 'తికరసం' వార్షిక సమావేశం. నా స్నేహిత... రామారావు ప్రోద్బలం వల్ల నేనుకూడా ... సంఘంలో మెంబర్నయ్యాను. ఎందుకంటే ... కూడా అలాంటి రచయితనే మరి!

ఆ రోజు సమావేశం సరిగ్గా ఐదు గంటలకి ...రంభమైంది. రామారావు హడావిడికి అంతేలేదు. ...లావు సంగతి సరేసరి! నాకు చాలా కుతూహలంగ... ఉంది. ఇలాంటి సమావేశం నాకూ కొత్తేమరి! అక్కడ నా... చాలా మంది పరిచయమయ్యారు. అంతమంది రచ...తలు ఈ పట్టణంలో ఉన్నారని నాకు అప్పుడే తెలిసిం... ముఖ్య అతిథిగా ఓ చిన్నసైజు రచయి... ...ాంబాబుని పిలిచారు. అతనివి ఓ కథ, అరా ఏదో పత్రికలో అచ్చయ్యిందట. అతను తన ప్రసంగంలో తనకి తెలియని... సారీ, తెలిసిన కథా పరిజ్ఞానం వివరించాడు. కొన్ని మెలకువలు తెలిపాడు. మాలాంటి వాళ్లకి సలహాలిస్తూ తనో పెద్ద హీరోలా ఫీలయ్యాడు!

అనంతరం అధ్యక్షుడు కథ్రలావు ప్రసంగం ఆవేశంగా, ఉత్తేజంగా కొనసాగింది. సంఘం సభ్యుల




డిమాండ్లు వెల్లడించాడు. అందులో కొన్ని ఏమనగా పత్రికలు 'తిరిగొచ్చిన కథల పోటీ' ప్రవేశపెట్టాలనీ, అందులో బాగున్నవాటికి బహుమతులు ఇవ్వాలని. 'తిరిగొచ్చిన కథల సంపుటి' ప్రచురణకు ప్రభుత్వం సహాయపడాలనీ, సంఘం సభ్యులకు పత్రికల తరపున శిక్షణ ఇప్పించాలనీ... ఇలా సాగింది అతని ప్రసంగం. పోస్ట్‌మాన్లు, చిత్తుకాగితాల వ్యాపారులు తమను చులకనగా చూడరాదని, అలా ప్రభుత్వం చట్టం తేవాలని, గెలిచేసే పోస్ట్‌మాన్లకి దసరా మామూళ్లు కట్ చేయాలని, పత్రికా ఆఫీసుల ముందు ధర్నా చేయాలనీ కూడా అన్నాడు. తమ ప్రయత్నాలేవీ ఫలించకపోతే, తనే సంఘం తరపున ఓ పత్రిక నెలకొల్పి తిరిగొచ్చిన కథలు ప్రచురిస్తానని సభికులకి హామీ ఇచ్చేసరికి, సభికుల చప్పట్లతో హాలు మారుమ్రోగిపోయింది.

ఇదంతా జరిగి అప్పుడే ఓ ఏడాదయింది. ఈ సంవత్సరం ఫంక్షన్ కోసం ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. సమావేశం ఇంకో నాలుగు రోజులుండనగా, ఓ రోజు రామారావు మా ఇంటికొచ్చాడు.

"గురువుగారూ! ఈ మధ్యనేమయినా కథ్రలావుగానీ మీఇంటికి వచ్చాడా?" అని అడిగాడు.

"లేదు. ఈ మధ్యన నేను అసలు కలవలేదతన్ని" అన్నాను.

సంగతేమిటని అడిగాను నేను కొద్దిసేపటి తర్వాత. కొద్దిసేపు తటపటాయించి అన్నాడు-

"ఏం లేదు గురువుగారూ! ఈ ఏడాది ఫంక్షన్ దగ్గరకొచ్చేసింది కదా. ఆహ్వాన పత్రికలు ప్రింటయ్యాయి కూడా. ఏర్పాట్లన్నీ చురుగ్గా సాగుతున్నాయి. అయితే ఓ వారం నుంచి కథ్రలావుగారు కనబడటం లేదు. ఇంట్లో గానీ, ఆఫీసులో గానీ దొరకలేదు. అతన్ని గురించి వెతకని జాగా లేదు. మీకేమైనా అతని గురించి తెలుసేమోనని అడిగాను"

వార్షికోత్సవం ఇంకో రెండ్రోజులుండనగా కథ్రలావు గురించి ఓ ముఖ్యమైన వార్త తెలిసింది. అదేమనగా...

'తిరిగిరాని కథ!' అనే అతని కథొకటి పత్రికలో ప్రచురితం అయిందట. దాంతో అతను 'తికరసం' వదిలేసి వేరే సంఘంలో చేరిపోయి అధ్యక్షుడి పదవికై ట్రై చేస్తున్నాడట! ఈ వార్త విని 'ఔరా!' అనుకున్నాను నేను.

-డి.వి.డి. ప్రసాద్ (బలంగీర్-ఒరిస్సా)